بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ      نَحْمَدُهٗ وَنُصَلِّى عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ      وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

# Summary of Friday Sermon Huzur-e-Anwar 10.06.2016 (Telugu)

**నిష్టాపరతలో ప్రగతి చెందుటయే ఉపవాసముల అసలు ఉద్దేశము. శిక్షణకు ఒక నెల అందించబడెను. ఇందులో తమ నిష్టాపరత ప్రమాణమును పెంచుకొనుము. ఈ నిష్టాపరత మీ సత్కార్యముల ప్రమాణమును కూడ పెంచును. ఇది మిమ్ములను సత్కార్యములపై శాశ్వతముగా నిలబెట్టును. అల్లాహ్ తఆలా సామీప్యమును కూడ అందించును. ఇదే విధముగా గత పాపములు కూడ క్షమించబడును.**

*హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 10.06.2016 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఈ క్రింది సూక్తిని పఠించిరి.

يَاۤ أَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوۡا كُتِبَ عَلَيۡكُمُ الصِّيَامُ كَمَا كُتِبَ عَلَى الَّذِيۡنَ مِنۡ قَبۡلِكُمۡ لَعَلَّكُمۡ تَتَّقُوۡنَ

(అల్‌బఖరహ్ : 184) అనగా ఓ విశ్వాసులారా! మీరు ధార్మికులు కావలెయునని మీ కంటే పూర్వమున్న వారికి విధించబడినట్లే మీకును ఉపవాస నియమము విధించబడినది.

మన ఇహపరలోకమును చక్కదిద్దే ఒక విషయము వైపు ఈ సూక్తిలో మనకు శ్రద్ధవహించబడెను. ఆ విషయము لَعَلَّكُمۡ تَتَّقُوۡنَ అనగా మీరు ధార్మికులు కావలెను. ఇస్లాం కంటే పూర్వపు ధర్మములలో కూడ ఉపవాసములు విధించబడినందుకు ఉపవాసముల ప్రాముఖ్యత లేదు. మీరు ధార్మికులు కావలెయునని అనగా మీరు దుష్కార్యముల నుండి దూరముండవలెయునని దీని ప్రాముఖ్యత గలదు. మిమ్ములను కేవలము ఆకలితో యుంచవలసిన అవసరం దేవునికి లేదు. నిష్టాపరతలో ప్రగతి చెందుటయే ఉపవాసముల అసలు ఉద్దేశము. శిక్షణకు ఒక నెల అందించబడెను. ఇందులో తమ నిష్టాపరత ప్రమాణమును పెంచుకొనుము. ఈ నిష్టాపరత మీ సత్కార్యముల ప్రమాణమును కూడ పెంచును. ఇది మిమ్ములను సత్కార్యములపై శాశ్వతముగా నిలబెట్టును. అల్లాహ్ తఆలా సామీప్యమును కూడ అందించును. ఇదే విధముగా గత పాపములు కూడ క్షమించబడును. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సందర్భమున ఇట్లనిరి. ఎవరైనా విశ్వాస స్థితిలో, తమ ఆత్మ పరిశీలన చేసుకొంటూ రమజాన్ ఉపవాసములను పాటించునో అతని గత పాపములు క్షమించబడును. గత పాపములు క్షమించబడినచో, నిష్టాపరతను అవలంభించి మానవుడు దానిపై నిలిచినచో ఇటువంటి వ్యక్తి నిశ్చయముగా రమజాన్ గడుపుటలో సఫలమైనాడు. ఇంతేకాక అతడు తన జీవిత లక్ష్యమును పొందెను. నిష్టాపరత ప్రయోజనములు మనకు ఖుర్ఆన్ ద్వారా తెలియును. వాటిలో ఒక ప్రయోజనమును అల్లాహ్ తఆలా స్వయముగా ఇట్లు తెలిపెను. فَاتَّقُوا اللّٰهَ يٰۤاُولِى الۡاَلۡبَابِ لَعَلَّكُمۡ تُفۡلِحُوۡنَ (అల్ మాయిదహ్:101) అనగా ఓ బుద్ధిమంతులారా! మీరు విజయులగుటకు అల్లాహ్ ధర్మమును పాటించగలరు. ఎవరు విజయమును పొందుటకు ఇష్టపడరు. ప్రపంచపు విజయములు ఇక్కడే యుండిపోవును. అసలు విజయము ప్రపంచము విజయముతో పాటు పరలోక విజయము కూడ. దానిని అల్లాహ్ తఆలా ఇట్లు తెలిపెను. మీరు వివేకము కలిగియున్నచో వినుము. అల్లాహ్ ధర్మమును పాటించడంతో మాత్రమే అది లభించును.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ధర్మబద్ధత ఏదో చిన్న విషయము కాదు. దీని ద్వారా మానవుని అంతర్గత, బహిర్గత శక్తి యుక్తులను ఆవహించిన షైతానులను ఎదురించవలసి యుండును. దుష్టత్వమును ఆదేశించు ఆత్మ రూపంలో ఇవన్నియు మానవునిలో షైతానులే. విద్య, వివేకములే చెడు రూపంలో ఉపయోగపడి షైతాన్‌గా మారును. వీటిని, వీటి వలె గల శక్తులన్నిటిని ఓడించుటయే నిష్టాపరుని కర్తవ్యము.

మరల వారిట్లనిరి. నిష్టాపరత అంశము చాలా సున్నితమైనది, దానిని పొందుము. దేవుని వైభవమును హృదయములో నాటుకొనుము. ఎవరి కర్మలలోనైనా ఇసుమంత దర్శన ఉద్దేశమున్నను దేవుడు వాటిని తిప్పికొట్టును. నిష్టాపరుడగుట చాలా కష్టము. నీవు కలము దొంగలించినావని ఎవరైనా నిన్ను అన్నచో నీవెందుకు ఆగ్రహానికి లోనగుదువు. నీ ధర్మబద్ధత కేవలము దేవుని కొరకే. ఆత్మపూరిత సత్యము లేనందునే ఈ ఆగ్రహము వెలువడెను. మానవునిపై నిజ జీవితములో అనేక మరణములు సంభవించనిదే అతడు నిష్టాపరుడు కాలేడు. మహిమలు, సువార్తవాణీలు కూడ నిష్టపరత వంటివే. అసలు నిష్టాపరతే. కనుక మీరు సువార్తవాణీలు, సత్యస్వప్నముల వెంట పడక నిష్టాపరతను పొందుటకు ప్రయత్నించుము. నిష్టాపరుని సువార్తవాణీలే నిజమైనవి. నిష్టాపరత లేనిచో సువార్తవాణీలు నమ్మదగినవి కావు. వీటిలో షైతాన్ భాగస్వామ్యము వుండవచ్చును. పవిత్ర ఖుర్‌ఆన్‌లో ధర్మబద్ధత సూక్ష్మ మార్గములు బోధించబడెను. సంపూర్ణ సందేశహరుడు సంపూర్ణ సమాజమును ఆశించును. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యీన్ అయినందున ప్రవక్తృత్వ విశిష్టతలన్ని వారిపై ముగిసెను. అల్లాహ్ తఆలా ప్రసన్నపరచదలచిన, మహిమలను చూడదలచిన, అరుదైన విషయములను తిలకించదలచిన వ్యక్తి తమ జీవితమును కూడ మహిమాన్వితముగా చేసుకోవలెను. కనుక ఈ విప్లవము మనము సృష్టించవలసిన అవసరమున్నది. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను నమ్మేవారమైనచో, వారి సమాజములో యున్నచో వారి జీవితము మనకు ఆదర్శము. అందుకు అల్లాహ్ తఆలాతో సంబంధము పెంచుకొని నిజమైన ధర్మబద్ధతను కలిగియుండవలెను.

ప్రతి సత్కార్యమునకు మూలము ధర్మబద్ధతే అను విషయమును తెలుపుచు వారిట్లు విశదీకరించిరి. ధర్మబద్ధతను కలిగించుకొనుము. ధర్మబద్ధత ప్రతి విషయమునకు మూలము. ధర్మబద్ధత అనగా ప్రతి చిన్న చిన్న పాపము నుండి దూరముండుట. పాపము కలుగుననే అనుమానం కలిగిన విషయము నుండి కూడ దూరముండుటయే ధర్మబద్ధత. కేవలం బహిరంగ పాపము నుండే కాక ఇందులో పాపము కలుగుననే సందేహం కలిగినను దాని నుండి దూరముండవలెను. హృదయ నది నుండి కూడ చిన్న చిన్న కాలువలు ప్రవహించును. ఉదా॥ నాలుక మొదలైనవి. ఒకరి నాలుక మలినమైనచో ఉపవాసముండినను దూషణల నుండి దూరముండనిచో, కలహాలు, దూషణముల నుండి దూరముండనిచో లేదా అతని ద్వారా తప్పుడు పనులు జరుగున్నచో అతని హృదయము పరిశుద్ధముగా లేదని భావించుము. ఇది ధర్మబద్ధత నుండి దూరమైన విషయము.

తమ జీవితము వినయము, సాదాగా గడపాలని తెలుపుచు వారిట్లనిరి. వినయము, సాదా జీవితము గడుపుట నిష్టాపరులకు అనివార్యము. ఇది నిష్టాపరతకు చెందిన ఒక విభాగము. దీని ద్వారా కోపమును అదుపు చేసుకోవలెను. అనవసరముగా వచ్చే కోపమును అదుపు చేయవలెను. కోపము సరియైన సందర్భము, సమయమును బట్టి యున్నచో సమంజసమే. కాని అసమంజసమైన కోపము, చిన్న చిన్న విషయములపై జగడమాడుట నుండి దూరముండవలెను. గొప్ప గొప్ప విజ్ఞానులు, సత్యవంతులకు తుది, అంతిమ పరీక్ష కోపము నుండి దూరముండుటయే. నా జమాఅత్‌లో ప్రజలు పరస్పరము ఒకరు మరొకరిని చిన్నా పెద్దా భావించుట లేదా ఒకరు మరొకరిపై గర్వపడుట లేదా చిన్న చూపుతో చూచుటను నేను ఇష్టపడడం లేదు. చిన్న ఎవరో పెద్ద ఎవరో దేవునికి తెలుసు. ఇది ఒక రకంగా అవమానించుటయే. ఈ బీజము పెరిగి అవమానించు స్వభావము గల వారి వినాశనమునకు దారి తీయునని భయము గలదు. కొందరు పెద్దలను కలిసి ఎంతో మర్యాదగా వ్యవహరింతురు. కాని నిరుపేద మాటను ఆప్యాయముగా విని, అతన్ని ప్రోత్సహించి, అతన్ని గౌరవించిన వ్యక్తే గొప్ప. బాధకు గురి చేసే ఎలాంటి చీదరింపు మాటను మాట్లాడకూడదు.

ధర్మబద్ధులెవరనే విషయమును తెలుపుచు వారిట్లనిరి. వినయము, విధేయతతో నడిచేవారే ధర్మబద్ధులని దైవ గ్రంథముతో తెలియును. వారు గర్వముతో నడవరు. చిన్న వ్యక్తి పెద్ద వ్యక్తితో మాట్లాడినట్లు వారు సంభాషింతురు. ఎట్టి పరిస్థితిలోనైనా మనము సఫలమయ్యే కార్యమొనరించవలెను. అల్లాహ్ తఆలా ఎవరి గుత్తాధిపత్యములో లేడు. అతడు విశిష్టమైన ధర్మబద్ధతను కోరును. ధర్మబద్ధమైన వ్యక్తి గొప్ప స్థాయికి చేరును.

నిజమైన వివేకము, సత్యమైన తెలివితేటలను ఎలా పొందవలెనను విషయమును తెలుపుచు మరల వారిట్లనిరి.

అల్లాహ్ తఆలాను ఆశ్రయించనిదే నిజమైన వివేకము, సత్యమైన తెలివితేటలు లభించనే లభించవు. అందుకే విశ్వాసుని వివేకముతో భయపడుమని అనబడెను. ఎందుకనగా అతడు దైవ కాంతితో చూచును. ధర్మబద్ధత కలిగియుండనంత వరకు నిజమైన వివేకము, సత్యమైన తెలివితేటలు లభించ లేవు.

జమాఅత్‌లో చేరి ఇస్లాం సేవ చేయదలచినచో మొదటగా ధర్మబద్ధత, పవిత్రత అవలభించుకొనుము. కేవలం మాటలతోనే ఇస్లాం సేవ చేయలేరు. అందుకు మనము ధర్మబద్ధత, పవిత్రతను అవలంభించుకొనవలెను. నేను మరల సూచించుచున్నాను. మొదటి లక్ష్యము వైపు నేను మరల దృష్టి సారించుచున్నాను. అనగా 'సాబిరూ రాబితూ' శత్రువు సరిహద్దులు దాటి రాకుండా యుండుటకు శత్రువు ఎదురుగా సరిహద్దుల వద్ద అశ్వము యున్నట్లే మీరు కూడ సిద్ధముగా యుండగలరు. 'సాబిరూ రాబితూ'ను వివరించుచు వారిట్లనిరి. శత్రువు మన సరిహద్దులో ప్రవేశించకుండా సరిహద్దున అశ్వములు సిద్ధముగా యుంచబడును, సైన్యము నిలుపబడును. ఇదే విధముగా మీరు కూడ సైన్యము వలె సిద్ధముగా యుండగలరు. తద్వారా శత్రువు సరిహద్దు దాటి ఇస్లాంనకు నష్టము కలిగించలేడు. నేనింతకు ముందు కూడ తెలిపినాను. మీరు ఇస్లాంనకు సహకరించి, సేవ చేయదలచినచో మొదటగా మీరు స్వయముగా ధర్మబద్ధత, పవిత్రతను అవలంభించుకొనుము. దాని ద్వారా మీరు అల్లాహ్ తఆలా సురక్షిత కోటలో ప్రవేశించగలరు. అల్లాహ్ తఆలా ఆశ్రయ గట్టి కోటలో చేరుకోగలరు. తద్వారా మీరు ఆ సేవ అనుగ్రహము, అర్హత పొందగలరు. అల్లాహ్ తఆలా శుభము సదా నిష్టాపరుల, సత్యవంతుల వెంటనే యుండును. ఇస్లాం అపనిందకు గురయ్యే విధముగా తమ ప్రవర్తనలను, పద్ధతులను మార్చుకొనకుము. దుష్టులు, ఇస్లాం బోధనను అనుసరించని వారి ద్వారా ఇస్లాం అపనిందకు గురగును. ఒక ముస్లిం మద్యము సేవించి ఎక్కడో వాంతులు చేసుకొంటూ తిరుగును. తల పాగా మెడకు చేరును. మోరీలలో, మలిన కాలువలో పడుచుండును. పోలీసుల బూట్లు తినును. హిందువులు, క్రైస్తవులు అతనిపై హాస్యించును. శాసనమునకు విరుద్ధముగా అతను చేసిన పని వలన అతని అపహాస్యముతో పాటు దాని ప్రభావము తెలియకుండానే ఇస్లాంపై కూడ పడును. అవిశ్వాసులు కూడ మిమ్ములను నిందించకుండా తమ ప్రవర్తనలు, అలవాట్లను చేసుకొనుము, లేనిచో ఇస్లాం అపనిందకు గురగును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ధర్మము మార్పునకు గురై, ఇస్లాం నిజమైన బోధనను ఎవరు అనుసరించడం లేదని మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను నమ్మినాము. ఇస్లాం సరియైన బోధనను అనుసరించుటకే మనము మసీహ్ మౌవూద్‌ను నమ్మినాము. అనంతరం మనము మన దుష్కార్యములను వీడినామా? అబద్ధము ఎటువంటి దుష్టత్వమనగా అది వాస్తవానికి చాలా చిన్నదిగా అనిపించును. కాని చాలా పెద్దది. యదార్థముగా మనము పరిశీలించినచో బహుశా అధికులు ఈ దుష్టత్వమునకు పాల్పడుచున్నారు. ఈ దుష్టత్వము నుండి దూరముండవలెనని బైఅత్, ధర్మబద్ధత ఆశించును. ఇక్కడ యున్న వారు అనేకులు ధర్మము వలన విదేశమునకు వచ్చిన వారున్నారు. ఎందుకనగా వీరికి తమ దేశములో ధర్మమును ఆచరించే అనుమతి లేకుండెను. స్వతంత్ర్యముగా తమ ధర్మమును వ్యక్తపరచే అవకాశము లేకుండెను. మనము అనగా పశ్చిమ దేశములలో నివసించేవారు ప్రత్యేకముగా జాగ్రత్త పడవలెను. ఇది అబద్ధమని లేదా అనైతిక ప్రయోజనములు పొందుచున్నామని తెలుపే చిన్న కార్యము గాని, మన నాలుక నుండి ఎటువంటి పదము గాని వెలువడకూడదు. కనుక ధర్మబద్ధత ప్రమాణమును తమ ముందుంచుకొని ప్రతి ఒక్కరు ఆత్మ పరిశీలన చేసుకోవలసిన అవసరమున్నది.

దైవ భీతి గురించి వారిట్లనిరి. తన మాట, కర్మ ఎంత వరకు ఏకమైయున్నాయో మానవుడు గమనించవలెను. మాట్లాడుచున్నది ఏమిటి ? ఆచరించుచున్నది ఏమిటి ? పరస్పరము కలిసి యున్నాయా లేదా భిన్నముగా యున్నాయా? తన మాట, కర్మ ఏకముగా లేనట్లు చూచినప్పుడు దైవ ప్రకోపమునకు గురైనాడని భావించవలెను. అపవిత్ర హృదయము ద్వారా ఎంత పవిత్ర మాట వెలువడినను అల్లాహ్ తఆలా దృష్టిలో దానికి విలువ లేక పోవడమే కాక దైవ ప్రకోపము ఉప్పొంగును. దీని నుండి అల్లాహ్ తఆలా అందరిని రక్షించుగాక! విత్తనము నాటి ఫలములతో కూడిన వృక్షమగుటకే వారు నా వద్దకు వచ్చినారని నా జమాఅత్ అర్థము చేసుకోవలెను. తన అంతర్గతము ఎలా యున్నదో, అంతర్గత స్థితి ఎలా యున్నదో ప్రతి ఒక్కరు పరిశీలించుకోవలెను. మన జమాఅత్ కూడ అనుకోకండా

హృదయములో మరొక మాట నాలుకపై మరొక మాట యున్నట్లయినచో దాని అంతము మంచిగుండదు.

ప్రత్యేకంగా అవతారపురుషునిగా ప్రకటించుకున్న వ్యక్తితో మన జమాఅత్‌నకు సంబంధముండి, అతని బైఅత్ పరంరపరలో చేరినందున కూడ మన జమాఅత్ కొరకు ధర్మబద్ధత అవసరమున్నది. తద్వారా ఎటువంటి కోపము, ద్వేషములో లేదా అన్యారాధనలలో మునిగి తేలుతున్న లేదా ప్రపంచము వైపు మొగ్గిన వారందరు ఈ ఆపదల నుండి రక్షించబడుదురు గాక! ఎవరైనా అనారోగ్యానికి గురైనప్పుడు ఆ వ్యాధి చిన్నదైనను లేదా పెద్దదైనను దానికి చికిత్స చేయనిచో, చికిత్స కొరకు బాధ భరించనిచో అది నయము కాదు. ముఖముపై ఒక నల్లటి మచ్చ ఏర్పడి, ఇది పెరిగి పెరిగి ముఖమును మొత్తం నల్లగా మార్చునని ఎంతో ఆందోళనకు గురి చేయును. ఇదే విధముగా పాపపు మచ్చ కూడ ఒకటుండును. చిన్న విషయములను పట్టించుకోనప్పుడు అవి పెద్దవిగా మారును. చిన్న చిన్న మచ్చలే క్రమంగా పెరిగి మొత్తం ముఖమును నల్లగా మార్చి వేయును. ఈ చిన్న పాపములే పెద్ద పాపములుగా మారును. అనంతరం మానవున్ని నల్లగా మార్చును. ఈ రమజాన్ ప్రత్యేక వాతావరణంలో అల్లాహ్ తఆలా ఆదేశముల మేరకు ధర్మబద్ధత అవలంభించుకొనుటకు మనందరిని అనుగ్రహించుగాక! అన్ని రకాల పాపముల నుండి దూరముంటూ అల్లాహ్ తఆలా ఆదేశముల మేరకు తమ ప్రతి కర్మను మార్చుకొను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్ సభ్యులమగుదుము గాక! మనము విడిచిన పాపములు లేదా చిన్న చిన్న పాపములు కూడ మరల తిరిగి రాని విధముగా మనము సత్కార్యములపై నిలిచినట్లు పవిత్రులమై ఈ మాసమును వీడువారమగుదుము గాక! అల్లాహ్ తఆలా ఇందుకు మనందరిని అనుగ్రహించుగాక! (ఆమీన్)

BOOK POST (PRINTED MATTER)

To,

..........................................................................

..........................................................................

..........................................................................